క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక


ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు

వలిగొండ : మండలంలోని చిత్తాపురంలోని సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్‌గా గా కందడి సోమి రెడ్డి, కార్యదర్శిగా గుంటోజు బ్రహ్మచారి, ధర్మకర్తలుగా కొల్లు నర్సిరెడ్డి, కొంతం లక్ష్మయ్య, శనగల వెంకటయ్య, బడక సతీష్, నలబోలు ఎల్లయ్య, ప్రతాపరెడ్డి, భూపతి రాములు, కొంతం శ్రీనివాస్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, అర్చకులు శేషాచార్యులు, పీసరి వెంకటరెడ్డి, ఎల్లాగౌడ్, బాబులాల్, చేగూరు పాపయ్య, బోడ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల అస్నోనిగూడెం ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలను సర్పంచ్ కొర్పూరి సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కాటంరాజు, ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, మల్లేష్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, గోపి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. అదే విధంగా మండల పరిధిలోని చింతలగూడెంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఆవుల రేణుక ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు పృథ్వీరాజ్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తుర్కపల్లి : మండలంలోని పల్లె పహాడ్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్ ను శుక్రవారం సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

తుర్కపల్లి: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు రవి ఉప్పల, చింత బాలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మాధాపూర్ గ్రామంలో 5 రోజుల పాటు నిర్వహించిన యోగ శిబిరం ముగింపు సందర్భంగా వారు మాట్లాడుతూ. నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని సులభంగా జయించడానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చింత శ్రీనివాస్, విజయ్, శ్రీకాంత్, వెంకటేశం, నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు సర్పంచ్ జన్నాయికోడె నగేష్ సమకూర్చిన రూ. 26,500ల నగదు ప్రోత్సాహకాలను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, ఎస్ఎంసీ చైర్మన్ కోరె బీరప్ప, ఎంపీడీఓ బి. యాదగిరి, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు అరవిందరాయిడు తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

బొమ్మలరామారం : కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శనీయుడని ఆయన చిత్రాన్ని భారత కరెన్సీపై ముద్రించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రమేష్, మైసయ్య, సత్యనారయణ, శ్రీరాములు, యాదగిరి, ఆశయ్య, నవీన్, పోచయ్య, నర్సింహ, స్వామి పాల్గొన్నారు.

సామాజిక సేవలు విస్తరిస్తాం

బొమ్మలరామారం : బీర్ల ఫౌండేషన్ ద్వారా మరిన్ని సామాజిక సేవలను విస్తరిస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. మండలంలోని యావపూర్, చౌదర్‌పల్లి, ప్యారారం, బోయిన్‌పల్లి, లక్ష్మితండా, కంచల్ తండాలలో శుక్రవారం వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ఇప్పటికే 120 గ్రామాల్లో ఫ్లోరైడ్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏర్వ హేమంత్‌రెడ్డి, ఈదమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, ఆగంరెడ్డి, శ్రీకాంత్, రాజేష్ పైలెట్, నర్సింహనాయక్ పాల్గొన్నారు.


వాటర్ క్యాన్లు అందజేస్తున్న బీర్ల అయిలయ్య

చెట్ల కింద సభలకు చెల్లు!

- ప్రారంభానికి సిద్ధమైన బాచుప్పల పంచాయతీ భవనం
- నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం
- పాలకవర్గానికి, గ్రామస్తులకు తీరనున్న ఇబ్బందులు


నూతన గ్రామపంచాయతీ భవనం

రామన్నపేట : పక్కా భవనం లేక అవస్థలు పడుతున్న బాచుపల్లి పంచాయతీ పాలకవర్గానికి, గ్రామస్తులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి. సమావేశాలు, గ్రామసభల నిర్వహణకు తిప్పలు తప్పనున్నాయి. రాష్ట్రీయ గ్రామీణ యోజన అభియాన్ పథకం కింద రూ.20లక్షలతో చేపట్టిన సొంత భవనం ప్రారంభానికి సిద్ధమైంది. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు వేర్వేరు గదులు, మీటింగ్‌హాల్, స్టోర్‌రూం, బాత్‌రూంలు ఇలా.. అన్ని సౌకర్యాలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం త్వరలోనే అందుబాటులోకి రానుంది.

తొలుత అద్దె ఇల్లు, ఆ తర్వాత పాఠశాలలో..

పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 2018లో 500పైగా జనాభా ఉన్న గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా రామన్నపేట మండలంలో కొత్తగా నాలుగు గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. ఇందులో బాచుప్పల ఒకటి. ఈ గ్రామ పంచాయతీకి సొంత భవనం లేకపోవడంతో తొలుత అద్దె ఇంట్లో, ఆ తర్వాత ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. వాటిలో సదుపాయాలు లేక సమావేశాలు, గ్రామసభల నిర్వహణ, రికార్డుల భద్రపరచడం ఇబ్బందిగా మారేది.రాష్ట్రీయ గ్రామీణయోజన అభియాన్ పథకం కింద బాచుప్పలకు ప్రభుత్వం 2020లో రూ. 20లక్షలు మంజూరు చేసింది. ఎట్టకేలకు భవనం పూర్తయ్యింది. శనివారం పంచాయతీ భవనాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు.

సంతోషంగా ఉంది

కొత్త పంచాయతీ ఏర్పడిన మా గ్రామంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పల్లెప్రగతితో మా గ్రామానికి అనేక వసతులు సమకూరాయి. ప్రతి వీధిలో సీసీరోడ్ల నిర్మాణం పూర్తయ్యాయి. నూతన పంచాయతీ భవనం కూడా అందుబాటులోకి వస్తుండడంతో సంతోషంగా ఉంది.



–జోగు సత్యనారాయణ, బాచుప్పల

ఎమ్మెల్యే సహకారంతో నిధులు

కొత్తగా ఏర్పడిన బాచుప్పల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి.నూతన పంచాయతీగా ఏర్పడిన నాలుగేళ్లలోనే గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు పరిష్కారం అయ్యాయి.



–బొక్క క్రిష్ణవేణి పురుషోత్తంరెడ్డి, సర్పంచ్, బాచుప్పల

ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని నీర్నెముల గ్రామంలో జరుగుతున్న శ్రీ గౌరీ సహిత చంద్రశేఖరస్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆయనవెంట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్‌లు ముత్యాల సుజాత, ఉప్పు ప్రకాష్, మల్లేశం, ఆవుల నర్సింహ, నరేందర్, నోముల శంకర్, బొల్లం సతీష్, ఆవుల శ్రీధర్, బొజ్జ కోటమ్మ, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

రామన్నపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు

రామన్నపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. మండలకేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో అంబేద్కర్ భవనంతో పాటు ఐదు సామాజిక భవనాల నిర్మాణం కోసం కోటి రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీరాజ్ బీటీరోడ్ల మరమ్మతులకు రూ.7.50కోట్లు, మట్టి రోడ్లు మరమ్మతులు, కల్వర్టుల కోసం రూ.2.10కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఆయనవెంట తహసీల్దార్ వి.ఆంజనేయులు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, ఎంపీటీసీ గొరిగె నర్సింహ,ఎండీ ఆమేర్,ఉపసర్పంచ్ కిషన్, పున్న జగన్మోహన్, నీల దయాకర్, సాయి, సంతోష్, రామిని రమేష్, అల్లయ్య, నాజర్, అస్లాంబేగ్, ఇనాయతుల్లాబేగ్, సమ్మయ్య, శ్రీకాంత్, నరేష్ ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోని దుకాణాలకు తాళాలు

చౌటుప్పల్ : ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోకుండా వ్యాపారాలు సాగిస్తున్న పలు దుకాణాలకు శుక్రవారం మున్సిపల్ అధికారులు తాళాలు వేశారు. లైసెన్స్‌లు పొందకుండా అనధికారికంగా వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం


చౌటుప్పల్ : పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు


భూదాన్‌పోచంపల్లి : లక్ష బిల్వార్చన చేస్తున్న మహిళలు, ఆలయ ధర్మకర్తలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాతం, గణపతిపూజ, స్వస్తివచనంతో పాటు ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. నిర్వహించారు. శనివారం భద్రావతిదేవి భావనాఋషి స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, గోశిక భావనాఋషి, వెంకటేశం, సుజాత, వనం హరికృష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, యాదగిరి, రామకృష్ణ, నోముల లత, కందగట్ల భిక్షపతి, బలరాములు, అంజయ్య, శ్రీరాములు, విఠలేశ్వర్, వెంకటేశం, ధనుంజయ్య, పాండురంగం పాల్గొన్నారు.

వైభవంగా లక్ష బిల్వార్చన

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ శివపంచాయతన యజ్ఞం, నవగ్రహ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండికేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, యాదగిరి, సిద్ధిరాములు, యాదగిరి, బాల్‌నర్సింహ, భార్గవి, రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు అన్నిరంగాల్లో రాణించాలి


మాట్లాడుతున్న ఎంపీపీ తాండ్ర అమరావతి

గుండాల : ఆడ పిల్లలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో కౌమర దశపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. బాలికలు బాల్య దశ నుంచి కౌమార దశకు చేరే క్రమంలో మార్పులు సహజమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సూచించారు. చదువులో రాణించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జీఈసీఓ నిర్మలజ్యోతి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీధర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కె.సురేష్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, ఎస్ఓ విజయలక్ష్మి, టీమ్ లీడర్ పల్లవి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాయిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సంస్థ ప్రతినిధులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో వాయిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల హక్కులు, సాధికారత అనే అంశంపై పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ నిర్మలా జ్యోతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాయిస్ గర్ల్ ప్రాజెక్టు మేనేజర్ పల్లవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూష భరద్వాజ్, శిక్షణ బృందం సభ్యులు యశ్వంత్, స్రవంతి, కీర్తి, కీర్తంగ్, ప్రగతి క్యాంపు కౌన్సిలర్లు, యాదమ్మ, రెబ్లీ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామానికి మాజీ సర్పంచ్ మోతె నర్సింహా రెడ్డి ఇటీవల మృతి చెందడారు. శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య, నాయకులు మోతె యాదిరెడ్డి, నిమ్మనగోటి గణేష్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

వలిగొండ : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాలలో పరీక్షా పే చర్చా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శుక్రవారం బీజేపీ జిల్లా నాయకుడు ఏలే చంద్రశేఖర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, సుధాకర్, సీఎస్ రెడ్డి, సత్తయ్య, శ్రీ రాములు, కృష్ణ, శ్రీనివాస్, మత్స్యగిరి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

క్యారమ్ బోర్డులు అందజేత

బొమ్మలరామారం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఎస్ఆర్ఐ పెరికల అరుణ్ కుమార్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన క్యారమ్ బోర్డులను ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ పద్మ సుందరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వరస్వామి ఆలయ హుండీని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుమతి ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. హుండీ ఆదాయం రూ.12లక్షల 8వేల405 వచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, ఈఓ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ గణేష్‌యాదవ్, ధర్మకర్తలు ముత్యాలు, అంజమ్మ, భాస్కర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన నల్ల భిక్షపతి శుక్రవారం అనా రోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం చందుపట్ల పీఏ సీఎస్ డివిడెండ్ నిధి నుంచి మృతుడి కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనర్సింహా రెడ్డి రూ. 30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు శంకరయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా డీ సీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స మకూర్చిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ నాయకులు స్వామి, లహరీ అందజేశారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన గోలి జాని గురువారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్ పరామర్శించారు. అనంతరం రూ.3వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కర్నె వీరేశం రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, వెంకటయ్య, వీరయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బోయిని నరసింహులు గొంతు క్యాన్సర్ బాధప డుతున్నాడు. శుక్రవారం బీఆర్ఎస్ యువ నాయకులు గట్టు తేజస్వి, నిఖిల్ రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

గుండాల : మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన బండి మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.ఖలీల్, శ్రీనివాస్, షర్ఫోద్దిన్, ఎంపీటీసీ సుశీల, రాంమల్లు, భిక్షమయ్య, సత్తయ్య, యాదయ్య, రమేష్, యాదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన చలమల్ల వెంకటేశం ఇటీవల మృతది చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని 2006–07బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సైదులు, నర్సింహ, నర్మద, లింగస్వామి, అంకిరెడ్డి ఉపేందర్, రాజు, పరమేష పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ జ్యోతి రంగారెడ్డి

భువనగిరి : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని సంజీవయ్య నగర్ లో, రాయగిరి రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాలను శుక్రవారం కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిష్టయ్య, కమిషనర్ నాగిరెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు అరుణ, అందె శంకర్ పాల్గొన్నారు. మండలంలోని వడపర్తి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్ర మంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ, కౌన్సిలర్ సుర్కంటి జ్యోతిరంగారెడ్డి ప్రారంభించారు. సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు యాదగిరి, ఉమారాణి, రావుల శ్రీను, గోదాసు జంగయ్య, మైల పుల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డు మార్చాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలోని సర్వేనెంబరు 326లో ఏర్పాటు చేయనున్న చెత్త డంపింగ్ యార్డును మరో చోటుకు మార్చాలని కోరుతూ బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు వల్లందాసు సతీష్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రతిపాదిత యార్డు పక్కనే ఉన్నత పాఠశాల ఉందని తెలిపారు. భవిష్యత్‌లో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డును మరో చోటుకి మార్చాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో పలువురు నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం


ఎమ్మెల్సీ కౌశిక్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకులు

భువనగిరి : గవర్నర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక వినాయక చౌరస్తా వద్ద శుక్రవారం బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య మాట్లాడుతూ మహిళా గవర్నర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోమ్మగాని రాజమణి,బీజేపీ పట్టణ కమిటి అధ్యక్షుడు ఉమాశంకర్, రమ, రాదా, కౌన్సిలర్ నల్లమాస సుమ, జనగాం కవిత, స్వరూప, లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

రామన్నపేట : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధనకోసం అంగన్‌వాడీ ఉద్యోగులు శుక్రవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీసవేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, ఎస్.వాణి, కె.సునీత, విజయలక్ష్మి, కె.అరుణ, సంధ్యారాణి, కల్పన, రేణుక, ఎం.చంద్రకళ, ఐలమ్మ, మల్లమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బీఎన్ తిమ్మాపురం గ్రామస్తులు

భువనగిరి : భూ నిర్వాసితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీఎన్ తిమ్మాపురం ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆయనను కలిశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీ నిధులు విడుదల చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. అంతకు ముందు గ్రామ భూ నిర్వాసితులకు ఇంకా రావాల్సిన నష్ట పరిహారంతో పాటు హుస్నాబాద్ వద్ద కేటాయించిన ప్లాట్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఇళ్ల నిర్మించుకోవడానికి రూ. 10 లక్షలు ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు. ఆయనను కలిసిన వారిలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల, ప్రభాకర్‌గౌడ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్‌రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

భువనగిరి : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ సీఐ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలో పట్టణ పోలీస్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు, నంబర్ ప్లేట్ లేని వారిపై కేసులు నమో దు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్య తీసుకుంటామన్నా రు.

చౌటుప్పల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ కేవీ.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో సివిల్, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్‌ప్లేట్లు లేని 18వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే చర్య తీసుకుంటామన్నారు.

నాలాను మట్టితో పూడ్చిన వారిపై చర్య తీసుకోవాలి


నాలా ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కౌన్సిలర్లు

చౌటుప్పల్ : నిబంధనలకు విరుద్ధంగా నాలాను పూడ్చిన వారిపై చర్య తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని కల్వర్టు వద్ద మట్టిని పోసి చదును చేసిన నాలా ప్రాంతాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది రియల్ ఎస్టేట్ దళారులు తమ వ్యాపారం కోసం నాలాను మూసివేశారన్నారు. అధికారులు స్పందించి నాలాను తిరిగి పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, సతీష్‌గౌడ్, భాస్కర్ ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫొటో పెట్టకుండా అవమానానికి గురి చేసిన మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిపై చర్య తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి ఏసీపీ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బట్టు రాంచంద్రయ్య, ప్రమోద్‌కుమార్, జహంగీర్, అతహార్, శివలింగం, నర్సింహ, ప్రదీప్, సురేష్, రాజు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో రూ. 35 లక్షల ఎంఎస్ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం సర్పంచ్ ఎదునూరి ప్రేమలత, ఎంపీటీసీ గునుగుంట్ల కల్పనలు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మైలా రం వెంకటేశం, కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు పద్మ, లక్ష్మి, భారతమ్మ, బాలకృష్ణ, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ గ్రామంలో రూ.3లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గుత్త ఉమాదేవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీటీసీ వినో ద్‌రెడ్డి, సర్పంచ్ యాదవరెడ్డి, సత్తయ్య పలువురు నాయకరులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ బాలశంకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు మాట్లాడుతూ మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలను చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, గంగయ్య, శంకరయ్య, నర్సింహ, బాబు, యాదమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : ఈ నెల 29న తెలంగాణ భవన్‌లో నిర్వహించనున్న సీఆర్పీ దశాబ్ది మాహాసభను జయప్రదం చేయాలని సీఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకబోయిన రాములు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట కోల సత్యం, లింగయ్య, యాదయ్య బసవలింగం పాల్గొన్నారు.

రుణాల ఎంపికకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

మోత్కూరు : మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్బీఐ ఫీల్డ్ ఆఫీసర్ చరణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

భూదాన్‌పోచంపల్లి : కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న తహసీల్దార్ వీరాబాయిని శుక్రవారం పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బండారు ప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మమత, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సాయికుమార్, రావుల అనిల్, రాజ్‌కుమార్ రెడ్డి, యాదగిరి, కృష్ణ, కరుణాకర్, బాలరాజు, రాజు పాల్గొన్నారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ప్యాట చంద్రకళ లక్ష్మీపతి ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిధంగా ఉత్తమ అవార్డు పొందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల గణితం అధ్యాపకురాలు దాచేపల్లి అరుంధతిని కళాశాల ప్రిన్సిపల్ కోట విజయభాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు శాలువా కప్పి సన్మానించారు.

పెరటి కోడి పిల్లల పంపిణీ

బీబీనగర్: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పశు సంవర్ధకశాఖ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీపై అందజేసే పెరటి కోడి పిల్లలను శుక్రవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మీ శ్రీనివాస్, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, పశు వైద్యాధికారి ఉష తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో సబ్సిడీపై వచ్చిన పెరటికోళ్లను శుక్రవారం ఎంపీపీ గుత్త ఉమాదేవి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, ఎంపీడీఓ రాములు పాల్గొన్నారు.